

## కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం

**శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఒక్కటైన మహోత్సవం కనకమామిడి వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవాలు**

**మొయినాబాద్, నేడు న్యూస్:** పచ్చని మామిడి తోరణాలు, పూల అలంకరణతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కళ్యాణానికి అకర్షణీయంగా అలంకరణ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం కనకమామిడి గుట్టపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితులు, పూజారులు ఘనంగా నిర్వహించారు. ఎదుర్కొల్లు కార్యక్రమం నిర్వహించి స్వామివారి అమ్మవార్ల తరపున ఒకరినొకరు అక్షింతలు చల్లుకున్నారు. అనంతరం స్వామి వారిని అమ్మవార్లను మంగళవాయిద్యాల నడుమ పెండ్లి పందిరికి తీసుకువచ్చారు. అనంతరం కళ్యాణోత్సవం వేధపండితులు, మంత్రో చరణాల మధ్య బ్యాండు మేళాలతో వైభవంగా నిర్వహించారు. దీంతో కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి కనకమామిడి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. భార్యభర్తలు కలిసి స్వామి వారి కళ్యాణం నిర్వహించే సమయంలో స్వామి వారి పేరుతో పసుపు, కుంకుమ, పూలు, నూతన వస్త్రాలు, అక్షింతలను సమర్పించారు. కళ్యాణం నిర్వహించిన అనంతరం స్వామి, అమ్మవార్లకు ఒడిబియ్యాలు సమర్పించి భక్తులందరికి స్వామి వారి దర్శనాన్ని కల్పించారు. దీంతో కనకమామిడి గుట్టపై వెంకటేశ్వర స్వామి కళ్యాణం గోవింద నామస్మరణతో మారుమోగింది. శ్రీనివాస శ్రీ వెంకటేశ అంటూ భక్తులు స్వామి వారిని దర్శించుకోని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు వేధపండితులు, పూజారులు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండా భారతిలక్ష్మికాంత్ రెడ్డి, సర్పంచ్ శ్రీదివ్యమురళీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 24 శాతం హెచ్.ఆర్.ఏ చెల్లించాలి

**మేడ్చల్, నేడు బ్యూరో :** మేడ్చల్ జిల్లాలోని మున్సిపాలిటీలు అలియాబాద్, మూడు చింతల పల్లి, ఎల్లంపేట లలో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీ.హెచ్.ఎం.సీ పరిధి నుంచి 8 కిలోమీటర్ల పెరిపెరీ ఏరియా వరకు 24 శాతం హెచ్.ఆర్.ఏ చెల్లించాలని ఎస్.టి.యు (టి.ఎస్) మేడ్చల్ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. జిల్లా శాఖ నాయకులు సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందులో, జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, ఊరెళ్ళ విఠల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు రామ కృష్ణ లున్నారు.



## పోగొట్టుకున్న లక్ష రూపాయల బ్యాగును.. వెతికి అప్పగించిన పోలీసులు

**పాలకుర్తి, నేడు న్యూస్:** పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు రోజుల క్రితం రేగుల గ్రామం నుండి ఉద్యోగ నిమిత్తం జనగామ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ముత్యం యాకయ్య విధి నిర్వహణలో భాగంగా డ్యూటీకి వెళుతుండగా మార్గమధ్యలో లక్ష రెండు వేల రూపాయల నగదు ఉన్న బ్యాగు మరియు ఐడి కార్డు, విలువైన పత్రాలు మార్గమధ్యలో పోగొట్టుకున్నాడు.వెంటనే ఇట్టి విషయాన్ని పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పవన్ కుమార్ ను సంప్రదించగా, ఎస్సై లింగారెడ్డి మరియు హోంగార్డు మారయ్యకు ఇట్టి బ్యాగును వెతికి అతనికి అప్పగించాల్సిందిగా చెప్పనైనది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్సై లింగారెడ్డి, హోంగార్డు మారయ్య దర్దేపల్లి గ్రామంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు చూసి ముత్యం యాకయ్య బైక్ మీద వెళుతుండగా పోగొట్టుకున్న బ్యాగు ను సీసీ కెమెరాలు ద్వారా కనిపెట్టి అట్టి బ్యాగులో ఉన్నటువంటి లక్ష రెండు వేల రూపాయల నగదు మరియు ఐడి కార్డ్ విలువైన పత్రాలను ఎస్సై లింగారెడ్డి ద్వారా అప్పగించడం అయినది, ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్ ముత్యం యాకయ్య మాట్లాడుతూ నేను డ్యూటీకి వెళుతుండగా పోగొట్టుకున్న డబ్బులు ఉన్న బ్యాగును సీసీ కెమెరాల ద్వారా దొరకబట్టి నాకు అప్పగించిన పాలకుర్తి పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినాడు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి సీసీ కెమెరాలు చూసి పోగొట్టుకున్న బ్యాగును అప్పగించడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ రవి హోంగార్డు మారయ్యను ఎస్ఐ పవన్ కుమార్, లింగారెడ్డి లు అభినందించారు.



## అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

**- గ్రేటర్ పరిధిలోని మండలల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి**
**- ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన టీయుడబ్ల్యూజే (ఐజెయు) బృందం**


**హైదరాబాద్, నేడు ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయంలోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే. శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్యుజె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన కమిషనర్**

గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.

# నకిలీ పత్రాలతో మార్టిగేజ్ రిలీజ్!

- నకిలీ అక్యుపెన్సీ సర్టిఫికెట్ తో తంతు పూర్తి
- ప్రభుత్వ అధికారుల సంతకం ఫోర్జరీ చేసిన ఘనులు.?
- నిజానిజాలు నిర్ధారించుకోకుండానే మార్టిగేజ్ రిలీజ్ చేసిన కూకట్ పల్లి సబ్ రిజిస్ట్రార్..!
- అధికారుల సంతకం ఫోర్జరీ చేసిన నిర్మాణధారుడిపై కేసు నమోదు చేయాలని స్థానికుల డిమాండ్



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Office of the City Planner
Kukatpally Zone, GHMC.

Date: 25.09.2025

No. 010676/GHMC/5258/KPL2/2023-OC

To,
The Sub-Registrar,
Kukatpally,
Medchal District.

Sir/Madam,

Sub: GHMC – Town Planning Section – Zonal Office – Kukatpally Zone – Release the Mortgage in respect of 10% Mortgage area in Second Floor with a Plinth area of 2147.05SFT or 199.54Sq.Mtrs in Plot no. 3,4,5 and 6 on Sy No.48 Situated at Hydernagar Village & Balanagar Mandal, Under GHMC Kukatpally Circle & Regn.Sub Kukatpally, District-MEDCHAL– Regarding.

Ref: 1. Building Permit No. 2/C24/07281/2021, Dt: 07.06.2021, issued by Zonal Commissioner Kukatpally Zone.
2. OC released vide proc. No. 3872/GHMC/KPL/2024-OC, Dt: 06.12.2024, through application No. 010676/GHMC/5258/KPL2/2023-OC issued by Zonal Commissioner Kukatpally Zone.

**********

With reference to the subject cited it is to inform that, JSVR Projects LLP Rep by its partner's Sri. G. Venkata Vamsi Varma has obtained building permission from this office vide reference 1st cited for the construction of Stilt + 5 Upper Floor and the occupancy certificate has also been released vide reference 2nd cited. While granting the building permission, a portion of built-up area admeasuring199.54 Sq.mts equivalent (2147.05 SFT) in the Second Floor has been mortgaged vide Doc.no. 5481/2024, Dt: 08.07.2024 in favour of THE, COMMISSIONER, GHMC. I am exempted from personal appearance U/S 88(1) of registration act.



**కూకట్ పల్లి, నేడు న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి జోన్ పరిధిలో అక్రమ బిల్డర్లు బరితెగించి చెలరేగిపోతున్నారు. తమకు కావాల్సిన పని కోసం అడ్డదారులు తొక్కుతూ ఎంతటి దారుణాలు చేయడానికైనా వెనకడుగు వేయడం లేదు. నకిలీ సంతకాలతో ఫోర్జరీ పత్రాలు సృష్టించి అధికారులను నమ్మించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వివరాలలోకి వెళితే.. కూకట్ పల్లి జోన్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ కూకట్ పల్లి సర్కిల్ 24 లోని ఫ్లాట్ నెంబర్ 3,4,5,6 లో జే.ఎస్.వి.ఆర్ ప్రాజెక్ట్స్, జి. వెంకట వంశి వర్మ పేరిట సెల్లార్ స్టిల్ట్ ప్లస్ 5 భవన నిర్మాణం కోసం 2021లో అనుమతులు పొందారు. నిబంధనల ప్రకారం భవనాన్ని నిర్మించడానికి జీహెచ్ఎంసి కమిషనర్ పేరిట భవనంలోని 10 శాతం మార్ట్ గేజ్ చేశారు. డాక్యుమెంట్ నెంబర్ 5481/2024, డేట్ 08/07/2024 ఎస్.ఆర్.ఓ కూకట్ పల్లి, జీహెచ్ఎంసీ మంజూరు చేసిన ప్లాన్ ప్రకారం సెట్ బ్యాక్స్ వదిలి కేవలం 418 గజాల వైశాల్యంలో మాత్రమే భవనాన్ని నిర్మించాల్సి ఉండగా, సదరు నిర్మాణదారుడు మాత్రం ఎలాంటి సెట్ బ్యాక్స్ వదలకుండా 536 గజాల వైశాల్యంతో నిబంధనలను బేఖాతరు చేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని నిర్మించినందుకు గాను టౌన్ ప్లానింగ్ అధికారులు అకుపెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేయలేదు. కానీ, మార్ట్ గేజ్ రిలీజ్ కావాలంటే ఓ.సి కావాల్సి ఉండగా, దీనికోసం సదరు నిర్మాణదారుడు తెలివిగా ఆలోచించి చాలా పకడ్బందీగా నకిలీ ఓ.సి తయారు చేసి మార్ట్ గేజ్ రిలీజ్ చేసుకున్నా డు. నకిలీ ఓ.సి.తో మార్ట్ గేజ్ రిలీజ్ చేయడం పట్ల అధికారుల వ్యవహారంపై బలంగా అవినీతి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. లక్షలాది రూపాయల ముడుపులు పుచ్చుకొని నకిలీ ఓసి అని తెలిసి కూడా మార్ట్ గేజ్ రిలీజ్ చేసినట్లు రుజువైంది. ప్రభుత్వ ఆదాయానికి పెద్దఎత్తున గండికొట్టి నిజానిజాలు నిర్ధారించుకోకొండానే మార్ట్ గేజ్ రిలీజ్ చేసిన కూకట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. టక్కుటమా రా విద్యతో నకిలీ ఓసి పత్రాలు సృష్టించి అక్రమంగా మార్ట్ గేజ్ రిలీజ్ చేసుకున్న నిర్మాణ దారుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మార్ట్ గేజ్ రిలీజ్ చేసిన డీడ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. భవిష్యత్తులోనూ ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కాంప్లెక్స్ హెడ్ మాస్టారా? ఎల్ఐసీ ఏజెంటా?

- ఎల్ఐసీ పాలసీ తీసుకోవాలని మహిళా ఉపాధ్యాయురాలికి వేధింపులు
- అంత గతి లేని దానివా, అవసరమైతే నేనే నీ పేరు మీద చందా రాస్తాను పో
- మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయురాలు
- 41 మంది విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభం
- గుడి నిర్మాణం కోసం ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్ వద్ద చందాలు వసూలు
- రూ.101 రాసినందుకు తిట్ల పురాణం మహిళా ఉపాధ్యాయురాలపై తిట్ల పురాణం
- సమస్య పరిష్కరించాలన్న మండల విద్యాశాఖ అధికారిని పట్టించుకోని టి.అనంత పద్మనాభం




**మేడ్చల్, నేడు న్యూస్ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సరైన మార్గంలో నడిపించాల్సిన ప్రధానోపాధ్యాయుడే తన విధి నిర్వహణను మరిచి ఎల్ఐసిలో పాలసీ చేయాలని, గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి చందా రాయాలని తన కిందిస్థాయి అధ్యాపకురాలిని ఇబ్బందులకు గురిచేసిన మేడ్చల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభంపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు, విద్యా శాఖలో పనిచేస్తున్న కొంతమంది క్రిందిస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

**ఎల్ఐసీ పాలసీ తీసుకోవాలని వేధింపులు :**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న టి.అనంత పద్మనాభం పురపాలక సంఘం పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎస్జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్)గా ఓ మహిళా ఉపాధ్యాయురాలు బాధ్యతలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రస్తుత సంవత్సరం జనవరి నెలలో పాఠశాల సందర్శనకు వచ్చిన సదరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంతపద్మనాభం సతీమణి ఎల్ఐసీలో ఏజెంట్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా ఉపాధ్యాయురాలిని సైతం ఎల్ఐసీ పాలసీ తీసుకోవాలని కోరడంతో సదరు ఉపాధ్యాయురాలు తన తల్లిదండ్రుల కు సమాచారం ఇవ్వగా తల్లి ఓకే చెప్పగా తండ్రి వద్దని చెప్పడంతో ఇదే విషయం సదరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంతపద్మనాభంకు తెలిపింది. దీంతో ఎల్ఐసి పాలసీ తీసుకోకపోవడంతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంతపద్మనాభం పాఠశాలకు మంజూరైన నిధులు డ్రా చేయడానికి సంతకాలు చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నాడని మహిళ ఉపాధ్యాయురాలు తెలిపింది.

**అంత గతి లేని దానివా అవసరమైతే నేనే నీ పేరు మీద చందా రాస్తాను పో :**

మేడ్చల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టి.అనంతపద్మనాభం కర్ణాటక రాష్ట్రంలోని సేడం తాలూకా పరిధిలోని నాడేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న నూతన దేవాలయ నిర్మాణానికి చందా రాయాలని సదరు మహిళ ఉపాధ్యాయురాలిని కోరగా రూ.101లు ఇష్టపూర్వక రాశానని దీంతో ఇంత పెద్ద ఉద్యోగం చేస్తున్నావు అంత గతి లేని దానివా అవసరమైతే నేనే నీ పేరు మీద చందా రాస్తాను పో అంటూ మాట్లాడాడని సదరు మహిళా ఉపాధ్యాయురాలు వాపోయింది.

**మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయురాలు :**

ప్రతి సంవత్సరం పాఠశాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులను డ్రా చేసేందుకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుతో పాటు పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయురాలు సంతకం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల అభివృద్ధి కోసం మంజూరైన రూ.35 వేలను డ్రా చేయడానికి సంతకం చేయాలని రాయిలాపూర్ గ్రామంలో గల మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయురాలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభంను పలుమార్లు సంతకం చేయాలని నేరుగా, ఫోన్లో సంప్రదించగా నేను ఎలాంటి సంతకం చేయనని తెగేసి చెప్పడంతో ఈ నెల 22వ తేదీ సోమవారం రోజు మండల విద్యాశాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. సదరు ఫిర్యాదుపై మండల విద్యాశాఖ అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదు లేఖను పంపగా ఎలాంటి సమాధానం చెప్పకుండా మండల విద్యాశాఖ అధికారి పంపిన లేఖను సదరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభం తిరిగి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపడం విశేషం.

**41 మంది విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభం :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు అందిస్తూ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టి ఉన్నత విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను చూసి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ క్రమంలో దేవుడు వరమిచ్చినా పూజారి కనుకరించలేదు అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తూ వారి ఉన్నత విద్య కోసం మంజూరు చేస్తున్న డబ్బులను డ్రా చేయడానికి సంతకాలు పెట్టకుండా విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

(నోట్ : మేడ్చల్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాయిలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి.అనంత పద్మనాభంపై నేడు మరో కథనం)

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

- బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజను కలిసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వెంకట్ రెడ్డి



**బోడుప్పల్, నేడు న్యూస్:** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ శైలజను కోరారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజను సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ, మేడిపల్లి పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ సానుకూలంగా స్పందిస్తూ.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మేడిపల్లి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, మల్లం వెంకటేష్ గౌడ్, యాసారం శ్రీనివాస్, పాశం నరేందర్ రెడ్డి, బుల్లెట్ శంకర్, కోనేటి వెంకట్, అమర్ పటేల్, కిరణ్ నాయక్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





## నాగర్ కర్నూల్ జిల్లాలో యూరియా కొరత లేదు

**కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, నేడు ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో యూరియా కొరత లేదని కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా రైతాంగానికి స్పష్టం చేశారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో యూరియా పంపిణీ నిలువలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా అన్ని యూరియా కేంద్రాల్లో ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. యూరియా పంపిణీ కేంద్రాలకు అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో యూరియా బుకింగ్ యాప్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను స్పష్టంగా ప్రదర్శించాలన్నారు.

